నమస్తే తెలంగాణ
మంచిర్యాల
కుమ్రం భీం ఆసిఫాబాద్
5 | శుక్రవారం 19 ఏప్రిల్ 2024 | MANCHERIAL KUMURAM BHEEM ASIFABAD

# నేడు కేటీఆర్ రోడ్ షో

- పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ నామినేషన్ వేస్తారు..
- ప్రజాప్రతినిధులు, నాయకులు, గులాబీ శ్రేణులు భారీగా తరలిరావాలి..
- బీఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్

మందమర్రి, ఏప్రిల్ 18 : బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ శుక్రవారం ఉద యం నామినేషన్ దాఖలు చేస్తారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పట్టణం లోని అంబేద్కర్ విగ్ర హం వద్ద నిర్వ హించ తలపెట్టిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ రోడ్ ను విజయవంతం చేయాలని చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే, బీఆ ర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమా నికి ఎంపీపీ లు, జడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మన్‌లు, వైస్ ఎంపీపీలు, ఏఎంసీ, పీఏ సీఎస్ చైర్మన్‌లు, డైరెక్టర్‌లు, కౌన్సిలర్‌లు, మా జీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, బీఆ ర్ఎస్ మండల, పట్టణ నాయకులు, కార్య కర్తలు, బీఆర్ఎస్‌వీ నాయకులు, యూత్ నాయకులు, కో-ఆప్షన్ సభ్యు లు, వార్డు మెంబర్లు, మహిళలు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## కొప్పులకు బీ-ఫారం అందజేసిన కేసీఆర్

కొప్పుల ఈశ్వర్‌కు బీ-ఫారం అందజేస్తున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

పెద్దపల్లి, ఏప్రిల్ 18(నమస్తే తెలంగాణ) : బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు గురువారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు బీ-ఫారం అందజేశారు. ఈ సందర్భంగా ఈశ్వర్‌ను కేసీఆర్ ఆశీర్వ దించారు. పెద్దపల్లి పార్లమెంట్ గడ్డపై మరో సారి గులాబీ జెండా ఎగురవేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ భాను ప్రసాద్‌రావు, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తలు కోలేటి దామోదర్‌గుప్తా, చిరుమిల్ల రాకేశ్, రఘువీర్ సింగ్, ఓరు గంటి రమణారావు, గంట రాములు పాల్గొన్నారు.

# 'బోరు'మంటున్నాయ్..

## ప్రాణహిత చెంతనే ఉన్నా.. చింత తప్పడం లేదు..

బోరుబావిలోనికి ఆశగా చూస్తున్న రైతు నాగుల రవి. ఇతనిది కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలం. ఇతనికి మూడెకరాల వ్యవసాయ భూమి ఉంది. వర్షాకాలం, యాసంగిలో పంటలు వేసుకోవాలని ఆశపడ్డాడు. తన చేనులో 300 అడుగుల చొప్పున మూడు బోర్లు వేశాడు. ఒక్కో బోరుకు లక్ష రూపాయల చొప్పున రూ.3 లక్షలు ఖర్చు చేశాడు. అయినప్పటికీ చుక్క నీరు పడలేదు. కేవలం వర్షాధార పంటకు మాత్రమే పరిమితం కావాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

- జీవనది పక్కనే ఉన్నా చుక్కనీరు పడని బోరుబావులు
- 300-400 అడుగులు బోర్లు వేసినా కానరాని నీటి చుక్క
- పొలాల్లో విద్యుత్ లైన్‌లు ఉన్నా వినియోగించుకోలేని దుస్థితి

కుమ్రం భీం ఆసిఫాబాద్(నమస్తే తెలంగాణ)/బెజ్జూర్, ఏప్రిల్ 18 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని బెజ్జూర్ మండల కేంద్రానికి 15 కిలోమీటర్ల దూరం నుంచే జీవనది ప్రాణహిత ఏడాదంతా ప్రవహిస్తూ ఉంటుంది. ప్రాణహిత పక్కనే ఉన్నా పొలాలకు మాత్రం నీటి చుక్క అందడం లేదు. బెజ్జూర్ మండలంలో దాదాపు 30 మంది రైతులు 100కు పైగా బోర్లు వేశారు. 300-400 అడుగుల లోతుకు వేసినప్పటికీ ఒక్క బోరులో కూడా నీటి చుక్క కనిపిం చ లేదు. తమ ప్రాంతంలో సారవంతమైన భూములు ఉన్నప్పటికీ భూగర్భజలాలు లేక పోవడంతో కేవలం వర్షాధార పంటలకు మాత్రమే పరిమితం అవుతున్నామని రైతు లు పేర్కొంటున్నారు. మండలంలో గొల్ల బా యి చెరువు, స్ప్రింగానికల్ మత్తడి ఉన్నప్ప టికీ వీటి ద్వారా కూడా వర్షాకాలంలో తప్పా మిగతా కాలంలో నీరు అందడం లేదు.

చిత్రంలో కనిపిస్తున్న రైతు ఏలేశ్వరం వెంకటయ్య. ఇతనిది కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలం. తనకున్న ఐదెకరాల్లో మూడు బోర్లు వేశాడు. ఒక్క బోరులో కూడా నీళ్లు పడలేదు. ఇప్పటివరకు దాదాపు రూ.3లక్షలు ఖర్చు చేశారు. చివరకు చేసేదేమి లేక వర్షాధార పంటపైనే ఆధారపడుతున్నాడు. సారవంతమైన భూమి, గత ప్రభుత్వం తన పొలంలో నుంచి వేసిన ఉచిత విద్యుత్‌లైన్ ఉన్నా యాసంగి పంట పండించుకోలేని దుస్థితిలో ఉన్నాడు.

## రోడ్డు బాగు చేయాలని ధర్నా

కౌటాల-గుడ్లబోరి రహదారిపై నిరసన తెలుపుతున్న ప్రజలు

కౌటాల, ఏప్రిల్ 18 : మండల కేంద్రం నుంచి టేకంగూడ వరకు బీటీ రోడ్డు పనుల కోసం రోడ్డును తవ్వి వదిలేయడంతో ఇబ్బందులు పడుతున్నామని గుడ్లబోరి ఎంపీటీసీ వసంత్ రావు పలువురితో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొద్ది నెలలుగా రోడ్డును తవ్వి దానిపై కంకర వేసి వదిశారన్నారు. దీనితో ఇప్పటికి చాలా మంది మోటార్ సైకిల్‌పై పడి గాయాలయ్యాయన్నారు. సదరు కాంట్రాక్టర్ రోడ్డు పనులు పూర్తి చేయకపోతే గ్రామాల ప్రజలందరితో నిరసన తెలుపుతామని హెచ్చరించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ రాందాస్, యువకులు వాయు కుమార్, సునీల్, వంశీ, విశ్వనాథ్ పాల్గొన్నారు.

## సరిహద్దు ఓటరు ఎటువైపో..

- తెలంగాణ వైపా.. మహారాష్ట్రవైపా..
- నేడు మహారాష్ట్ర.. మే 13న తెలంగాణలో ఎలక్షన్స్..
- ఒకేచోట ఓటు వేయాలన్న ఎన్నికల కమిషన్

కెరమెరి, ఏప్రిల్ 18 : మహారాష్ట్రలో శుక్ర వారం జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగా ణ-మహారాష్ట్ర సరిహద్దు గ్రామాల ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోను న్నారు. మొదటి విడుతలో 19న మహారాష్ట్ర, వచ్చే నెల 13న తెలంగాణలో ఎన్నికలు జర గనున్నాయి. అయితే సరిహద్దు వివాదస్పద గ్రామాల్లోని ప్రజలకు తెలంగాణతోపాటు మహారాష్ట్రలోనూ ఓటు హక్కు ఉంది. ఎటూ వేసినా ఒకే సారి ఓటు హక్కు వినియోగించు కోవాలని ఎన్నికల కమిషన్ స్పష్టమైన ఆదే శాలు జారీ చేసింది. ఈ విషయంపై కలెక్టర్ ఆదేశాల మేరకు మండల అధికారులు సిబ్బం దితో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రచారం నిర్వహించారు. 24 రోజుల వ్యవధిలో రెండు ప్రాంతంలో జరిగే ఎన్నికల్లో ఎంత మంది ఈమ ఓటు హక్కును ఎటు వైపు వినియోగిం చుకుంటారో చూడాలి. పరందోలి, తాండ, లేండిజాల, చింతగూడ, ముకదాంగూడ, మహారాజ్‌గూడ, బోలపటార్, గౌరి, లేండి గూడ, అంతాపూర్, ఏసాపూర్, నారాయణ గూడ గ్రామాల్లో పురుషులు 1,763, మహి ళలు 1,594 మొత్తం 3,357 మంది ఓటర్లు ఉన్నారు. వారి కోసం పరందోలి, ముకదాం గూడ, బోలపటార్, అంతాపూర్, గౌరి గ్రామాల్లో ఐదు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎట్టి పరిస్థితుల్లో రెండు సార్లు ఓటింగ్‌కు అవకాశం ఇవ్వకుండా ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా ఎన్ని కలు జరిగేలా అధికారులు సిద్ధమయ్యారు.

## నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

నస్పూర్, ఏప్రిల్ 18 : పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నుంచి నామి నేషన్లు స్వీకరిస్తున్నామని మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్ గురువారం ఒక ప్రకట నలో తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ నియో జకవర్గ పరిధిలోని చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల శాసనసభ నియోజకవర్గాల్లో ఎన్నికల నిర్వహణకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేశామన్నారు. ఈ క్రమంలో ఈ నెల 25 వరకు ప్రతి రోజు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామి నేషన్‌లు సమర్పించవచ్చని తెలిపారు. మే 13వ తేదీన ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ఉంటుందన్నారు. 741 కేంద్రాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

## 26 నుంచి ఉచిత సైన్స్ శిబిరం

మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 18 : ఈనెల 26 నుంచి 15 రోజులపాటు జిల్లా సైన్స్ కేంద్రం లో విజ్ఞాన శాస్త్రాలపై ఉచిత సైన్స్ శిక్షణ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య తెలిపారు. వేసవి సెలవు ల్లో ప్రత్యేకంగా ఈ శిబిరాన్ని నిర్వహించడం జరుగుతున్నదని, ఆరు నుంచి తొమ్మిదో తరగతి చదివే విద్యార్థులకు ఇందులో ప్రవేశం ఉంటుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించే శిబిరం లో జిల్లా సైన్స్ అధి కారి, జిజ్ఞాస సంచార ప్రయోగశాల, ఉపా ధ్యాయ బృందం ఆధ్వర్యంలో తరగతులను నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులు తమ వైఖరిని అవును నుంచి ఎందుకు అనేలా గమ నించడం, పరిశీలన దృష్టి పెంపుదల, నిష్క్రి యాత్మక అన్వేషణ, భయం నుంచి విశ్వాసా నికి మార్చుట, ప్రయోగాత్మక నైపుణ్యాల పెంపుదల, విషయ నిపుణుల సెషన్లతోపాటు ప్రేరణాత్మక సెషన్లు, ఎలక్ట్రానిక్, రోబోటిక్ సెషన్లు ఉచితంగా నేర్పిస్తామని పేర్కొన్నారు. వంద మంది విద్యార్థులకు మాత్రమే అవ కాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ పాఠ శాలల విద్యార్థులకు మొదటి ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఈ క్యాంపులో పాల్గొనాల నుకునే విద్యార్థులు ఈ నెల 18 నుంచి 22వ తేదీలోగా ఆన్‌లైన్‌లో గూగుల్ ఫారం నింపి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. https://forms. gle/SGMLc 1R BcDeFYbJ66 లింక్ ను ఓపెన్ చేసి దర ఖాస్తు ఫారంలో వివరాలు పొందు పరచాలని తెలిపారు.

## నష్టపరిహారం ప్రస్తుతం ఉన్న ధర ప్రకారం ఇవ్వాలి..

నస్పూర్, ఏప్రిల్ 18 : గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంలో భూములు కోల్పోతున్న వారికి ప్రస్తుతం ఉన్న మార్కె ట్ ధర ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలని బాధితులు పేర్కొ న్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయం లో అధికారులకు వినతిపత్రం అం దించా రు. ఈ సందర్భంగా బాధితు లు మాట్లా డుతూ.. గ్రీన్‌ఫీల్డ్ హైవేలో భాగంగా జైపూర్ మండలంలోని నర్వ శివారు నుంచి మొదలు కుని గోపాల్‌పూర్ వరకు భూములు కోల్పో తున్నామని, ఈ భూములకు తక్కువ గా నష్ట పరిహారం ఇస్తూ నోటీసులు జారీ చేశార న్నారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్ లో భూముల విలువ రూ.40 లక్షల నుంచి రూ. ఒక కోటి వరకు ఉందని, దీని ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నష్టపరిహారం పెంచి ఇవ్వాలని లేకపోతే తమ భూములు ఇవ్వమని చెప్పారు. ఈ కార్యక్ర మంలో నర్సింగరావు, మధుసూదన్‌రెడ్డి, విజ య్‌సాగర్‌రెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల అక్రమ వసూళ్లు

- మంత్రి సీతక్కకు బహిరంగ లేఖ రాసిన బీజేపీ ఎమ్మెల్యే హరీశ్ బాబు

బెజ్జూర్, ఏప్రిల్ 18 : సిర్పూర్ నియోజకవ ర్గంలోని కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎమ్మె ల్యే కోనేరు కోనప్పలు మీ పేరు చెప్పుకుని అక్రమాలకు పాల్పడుతున్నట్లు మంత్రి సీత క్కకు గురువారం సిర్పూర్ ఎమ్మెల్యే హరీశ్ బాబు రాసిన బహిరంగ లేక సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నది. ఇందులో కాంగ్రెస్ నాయకులు అధికారి పార్టీ పేరు, మీ పేరు చెప్పుకుంటూ వసూళ్లకు పాల్పడుతున్నారని, ఇది పార్టీతోపాటు మీకు అప్రతిష్ట తెచ్చి పెడుతుందని ఆ లెటర్‌లో పేర్కొన్నారు. ఇది వాట్సాప్ గ్రూపుల్లో చక్కర్లు కొట్టడంతో నియోజకవర్గంలో చర్చనీయాం శంగా మారింది.

### బీజేపీ ఎమ్మెల్యే లేఖపై కాంగ్రెస్ నాయకుల ఖండన

మంత్రి సీతక్కకు బీజేపీ ఎమ్మెల్యే హరీశ్ బాబు రాసిన బహిరంగ లేఖను గురువారం కాంగ్రెస్ నాయకులు ఖండించారు. ఈ సంద ర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ శ్రీవర్ధన్ నాయకులతో కలిసి బెజ్జూర్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోనప్ప, కాంగ్రెస్ నాయకుడు రావి శ్రీనివా స్‌పై అసత్య ఆరోపణలు చేస్తే సహించం. హరీ శ్‌బాబు తండ్రి పురుషోత్తం రావు, తల్లి రాజ్య లక్ష్మీ హయాంలో పీడీఎస్ బియ్యం మహారా ష్ట్రకు సరఫరా చేసిన విషయం మరిచిపో యారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యుడు బషారత్ ఖాన్, ఎంపీటీసీ గురిజాల వెంకటన్న, నాయకులు జావీద్ అలీఖాన్, అబ్దుల్ హకీం, బూస శంకర్, పుల్లూరి సతీశ్, నరేందర్‌గౌడ్, తంగెడిపల్లి మహేశ్, సిడం సకారాం పాల్గొన్నారు.

## వడదెబ్బ తో యువకుడి మృతి

కౌటాల, ఏప్రిల్ 18 : కుమ్రం భీం ఆసిఫా బాద్ జిల్లా కౌటాల మండలంలోని తుమ్మిడి హట్టి గ్రామ పంచాయతీ పరిధిలో గల జనగా మకు చెందిన వేలాది మధూకర్(24) వడదె బ్బతో మృతి చెందాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. నాలుగు రోజుల క్రితం ఎద్దు తప్పిపోవడంతో దానిని వెతకడానికి ఎండలో మూడు రోజులుగా తిరుగుతు న్నాడు. మంగళవారం రాత్రి తీవ్ర అనారోగ్యా నికి గురై వాంతులు, విరోచనాలు అయ్యా యి. కౌటాల పీహెచ్‌సీలో చికిత్స అందిం చారు. అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసం బుధవారం కాగజ్‌నగర్‌కు తీసుకెళ్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడన్నారు.

### మంచిర్యాలలో ఎలక్ట్రిషన్..

మంచిర్యాల ఏసీసీ, ఏప్రిల్ 18 : మంచిర్యాల పట్టణంలోని ఇగ్బాల్ అహ్మద్‌నగర్‌కు చెందిన షేక్ ఫరీద్ పాషా ఎలక్ట్రిషన్ పని చేస్తున్నాడు. ఈ క్రమంలో గురువారం ఉదయం పట్టణం లోని రెడ్డి కాలనీ సమీపంలో గల ఎస్‌బీఐ బ్యాంక్ వద్ద పని చేస్తున్నాడు. రెండు మూడు రోజులుగా అధిక పని చేస్తుండడంతో ఒకే సా రి కుప్పకూలి పోయాడు. గమనించిన స్థాని కులు 102 అంబులెన్స్ ద్వారా గవర్నమెంట్ దవాఖానకు తరలిస్తుండగానే మృతిచెందా డు. కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేర కు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మణ్ పేర్కొన్నారు.

## బీఆర్ఎస్‌కు టీబీజీకేఎస్‌ను అనుబంధంగానే కొనసాగిస్తాం..

తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌తో సమావేశం అయిన టీబీజీకేఎస్ నాయకులు

- వర్కింగ్ ప్రెసిడెంట్ ఎదుట టీబీజీకేఎస్ స్టీరింగ్ కమిటీ సభ్యుల నిర్ణయం
- గతం మరిచి పోండి.. కలిసి పోరాడుతాం..
- టీబీజీకేఎస్‌కు అండగా బీఆర్ఎస్ ఉంటుంది..
- కేసీఆర్‌తోనే సింగరేణికి రక్షణ.. కార్మికులకు హక్కులు..
- ఉద్యమకారులకు ఆహ్వానం
- టీబీజీకేఎస్ స్టీరింగ్ కమిటీ సభ్యులకు కేటీఆర్ దిశానిర్దేశం

తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

శ్రీరాంపూర్, ఏప్రిల్ 18 : సింగరేణిలో తెలం గాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) యూనియన్‌ను బీఆర్ఎస్‌కు అనుబంధంగానే కొనసాగిస్తామని యూనియన్ స్టీరింగ్ కమిటీ సభ్యులు కేటీఆర్ ఎదుట స్పష్టం చేశారు. గురువారం సింగరేణి వ్యాప్తంగా 11 ఏరి యాల టీబీజీకేఎస్ ముఖ్య నాయకులు, స్టీరింగ్ కమిటీ సభ్యులు హైదరాబాద్‌కు వెళ్లి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తారకరామారావును కలిశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, టీబీ జీకేఎస్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ మిర్యాల రాజి రెడ్డి, సభ్యులు రామ్మూర్తి, మేడిపల్లి సంపత్, జంగిల్ రవీందర్, పెట్టం లక్ష్మణ్, బండి రమేశ్, పానగంటి సత్తయ్య, ఇతర ఏరియాల నాయకులు కేటీఆర్‌తో ఇష్టాగోష్టిగా మాట్లాడి యూనియన్, పార్టీ పరిస్థితులపై చర్చించారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ నాయకుల నుంచి సూచనలు, సలహాలు తీసుకుని, యూనియన్‌లో తలెత్తిన అంశాలపై చర్చిం చారు. 45 నిమిషాలపాటు కేటీఆర్ టీబీజీకే ఎస్ నాయకులు చెప్పిన విషయాలపై చర్చిం చారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. గతం మరిచి పోండి. పార్టీ, యూనియన్ మధ్య తలెత్తిన కమ్యూనికేషన్ వ్యత్యాసం మరిచి పోయి పార్టీ అండదండలతో యూని యన్ బలోపేతం చేసుకుందామని స్పష్టం చేశారు. పార్టీ యూనియన్‌కు అన్ని విష యాల్లో అండగా ఉంటుందన్నారు. ఈ నెల 24న జరిగే యూనియన్ జనరల్ బాడీ సమా వేశంలో కొప్పుల ఈశ్వర్ హాజరై అన్ని విష యాలు చర్చిస్తారని చెప్పారు. పార్టీ లేని యూనియన్ లేదన్నారు. పార్టీ కింద అందరం కలిసి పనిచేస్తామని దిశానిర్దేశం చేశారు. సింగ రేణి కార్మికులకు కేసీఆర్ అన్ని విధాల హక్కులు కల్పించడమే కాకుండా సంక్షేమా నికి ప్రాధాన్యతిచ్చారని గుర్తు చేశారు. పార్ల మెంటు ఎన్నికల్లో సింగరేణి వ్యాప్తంగా ఐదు ఎంపీ స్థానాల్లో బీఆర్ఎస్ గెలుపునకు బీఆర్ ఎస్, టీబీజీకేఎస్ నాయకులు కలిసికట్టుగా ప్రచారం చేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఐటీ రద్దు, గనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్లమెంటు ఎదుట ధర్నా చేసి కేంద్రానికి కార్మికుల సమస్యలు తీసుకెళ్తాతామని పేర్కొ న్నారు. ఉద్యమ ద్రోహులను మరిచి, తిరిగి ఉద్యమకారులను పార్టీలోకి ఆహ్వానించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీబీజీకే ఎస్ స్టీరింగ్ కమిటీ సభ్యులు బడికెల సంపత్, గొర్ల సంతోష్, పొగాకు రమేశ్, అన్వేష్‌రెడ్డి, నూనె కొంరయ్య, రత్నాకర్‌రెడ్డి, ఉత్తేజ్‌రెడ్డి, ముత్యాల రమేశ్ పాల్గొన్నారు.

## మాకు ఇచ్చిన హామీలు అమలు చేయండి..

- పోస్టు కార్డు ఉద్యమం చేపట్టిన చెన్నూర్ రైతులు
- హామీలు అమలు చేయాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డికి లేఖలు

మంచిర్యాల, ఏప్రిల్ 18(నమస్తే తెలంగాణ ప్రతినిధి) : అమలు సాధ్యం కాని హామీలిచ్చి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్నదా తలు మండిపడుతున్నారు. వంద రోజుల్లో అమలు చేస్తామన్న గ్యారెంటీల ముచ్చట దేవుడు ఎరుగు.. ముందు రైతులకు ఇచ్చిన వాగ్దానాలైతే నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండలం కిష్టంపేట రైతులు వినూ త్నంగా పోస్టు కార్డు ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతు లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గ్రామం లోని రైతులంతా గురువారం లేఖలు రాశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అది చేస్తాం, ఇది చేస్తామని ఇచ్చిన హామీలు ఇంకెప్పుడు అమలు చేస్తారంటూ వాపోయారు. నీళ్లు లేక ఎండిపోయిన పొలాలకు పరిహారం ఇవ్వా లంటూ తమ ఆవేదనను లేఖ రూపంలో సీఎం రేవంత్‌రెడ్డికి పంపించారు. రైతులకు ఇచ్చిన హామీలు కచ్చితంగా అమలు చేయా లని, లేనిపక్షంలో ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు ద్వారా ఆ పార్టీకి గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ధాన్యానికి ఇస్తామన్న రూ.500 బోనస్ ఈ యాసంగి నుంచే ఇచ్చేలా చూడాలన్నారు. రైతు భరోసా కింద రూ.10వేలకు బదులు రూ.15వేలు ఇవ్వా లని, రైతు కూలీలకు ఇస్తామన్న రూ.12వేలు వెంటనే అమలు చేయాలని కోరారు. రూ.2 లక్షల రుణమాఫీని తక్షణమే అమలు చేయా లని డిమాండ్ చేశారు. గడిచిన నాలుగు నెలల్లో ఆత్మహత్య చేసుకున్న రైతులకు రైతు బీమా వర్తింప చేయాలని, ఎండిపోయిన పంటలకు ఎకరాకు రూ.25 వేల పరిహారం తక్షణ సాయంగా అందించాలని లేఖలో పేర్కొ న్నారు. ఇవన్నీ మీరు అన్నదాతలకు ఇచ్చిన హామీలేనని, వెంటనే వీటన్నింటనీ అమలు చేసి పుణ్యం కట్టుకోవాలంటూ లేఖల్లో రైతులు సీఎం రేవంత్‌రెడ్డికి మొరపెట్టుకున్నారు.

## వీడిన డెత్ మిస్టరీ

నాలుగేండ్ల తర్వాత వెలుగులోకి..

పూలాజీ బాబా ఆశ్రమంలో ఘటన

బాలుడు రిషి(ఫైల్)

రెబ్బెన, ఏప్రిల్ 18 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం లోని పాసిగాం గ్రామ శివారులో గల పూలాజీ బాబా ఆశ్రమంలో నాలుగేండ్ల క్రితం జరిగిన బాలుడు రిషి డెత్ మిస్టరీ ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. ఆసిఫాబాద్ డీఎస్పీ సదయ్య తెలిపిన వివరాల ప్రకా రం.. నంబాల గ్రామానికి చెందిన సుల్వ శ్రీనివాస్-మల్లీశ్వరి దంప తుల పెద్ద కుమారుడు రిషి కాళ్ల తిమ్మిర్లతో బాధపడున్నాడు. రిషి తల్లిదండ్రులు పాసిగాం గ్రామ శివారులో గల ఆశ్రమానికి 2020 అక్టో బర్‌లో తీసుకెళ్లి నాటు వైద్యం చేయించారు. ఈ క్రమంలో కొన్ని రోజులపాటు తీసుకురా వాలని వైద్యుడు బామినే భీంరావు సూచించడంతో రెగ్యూలర్‌గా తీసుకెళ్లారు. అనంతరం వైద్యం చేస్తూ అక్కడే ఉంచుకున్నాడు. వైద్యం చేస్తూనే మల్లీశ్వరిపై కన్నేసిన భీంరావు బాలుడిని చిత్రహింసలకు గురి చేసే వాడు. ఈ విషయాలను భర్తకు చెప్పినప్పటికీ పట్టిం చుకోకుండా అక్కడే వైద్యం చేయించాడు. బాలుడికి నాటు వైద్యం వికటించి 2020 నవంబర్‌లో మృతిచెందాడు. ఈ విషయం బయటకు వస్తే ఆశ్రమానికి చెడ్డ పేరు వస్తుం దని బాలుడి మృతదేహాన్ని ఆశ్రమం వెనుక పాతిపెట్టారు. భీంరావు మాయలో ఉన్న బాలుడి తండ్రి శ్రీనివాస్ కూడా సహకరిం చాడు. మల్లీశ్వరి కొడుకు విషయం చాలా సార్లు భర్తను అడిగినప్పటికీ దాట వేస్తూ వచ్చాడు. అనుమానం వచ్చిన మల్లీశ్వరి తాజాగా రెబ్బెన పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు భీంరావు, శ్రీనివాస్‌ను విచారించగా బాలుడి మృతదేహాన్ని ఆశ్రమం వెనుక పాతిపెట్టిన విషయాన్ని ఒప్పుకున్నారు. దీంతో గురువారం వారిద్దరిని ఘటన స్థలానికి తీసుకెళ్లి తహసీల్దార్ జ్యోత్స్న ఫోరెన్సిక్ నిపు ణుల సమక్షంలో తవ్వకాలు జరుపగా.. బాలుడి అస్థికలు బయట పడ్డాయి. ఈ మేరకు ఇరువురిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరు పర్చారు. ఫోరెన్సిక్ వైద్య నిపుణుడు సురేందర్‌రెడ్డి అస్థికలు సేకరించి పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపించారు. అస్థిక లను డీఎన్ఏ టెస్టుకు పంపిస్తామన్నారు. డీఎ న్ఏ, ఫోరెన్సిక్ నివేదిక ఆధారంగా దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు. నిందితులను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరు పర్చా మని తెలిపారు.

### ఇలాంటి వేదన ఎవ్వరికి రావద్దు..

పిల్లలు ఉన్న తల్లులకు ఇలాంటి కడుపుకోత రావద్దు. నా కొడుకు ఆరోగ్యం బాగా లేక ఆశ్ర మానికి తీసుకెళ్తే నాపై కన్నేసిక ఆశ్రమ నిర్వా హకుడు నా కొడుకును ఆశ్రమంలో ఉంచు కుని నన్ను లొంగసుకోవాలని చూశాడు. చివ రికి నేను లొంగక పోవడంతో నా కుమారుడిని చిత్రహింసలకు గురి చేశాడు. ఈ విషయం నా భర్త శ్రీనివాస్‌కు చెప్పినా ఆశ్రమ నిర్వహ కుడు భీంరావు మాయలో ఉండడంతో తన మాటలు లెక్క చేయలేదు. చివరకు భీంరావు మాటలు నమ్మి నా భర్త నన్ను శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురి చేశాడు.